

హైదరాబాద్ వార్త

# తక్కువ పెట్టుబడి.. రెండింతలు లాభం



లాటరీ గెలిచారంటే నమ్మొద్దు..
ఫోన్ చేసి మీకు ఫలానా లాటరీలో కోట్లు వచ్చి పడ్డాయి. ప్రాసెసింగ్ ఫీ,కస్టమ్ తదితర వాటికి కొంత డబ్బు పంపించాలని చెబితే.. ఖచ్చితంగా మోసం అని గుర్తించండి. వారు దశలవారిగా మీ నుంచి డబ్బును వసూలు చేస్తారు. ముందుగా మీదేశంలో లాటరీ టికెట్‌లు కొనే అనుమతి ఉందా. అసలు లాటరీ టికెట్ మీరు కొన్నారా లేదా అని నిర్ధారించుకోండి. మీరు అసలు టికెట్ కొన్నా ఎవరు మీకు గిఫ్ట్ ఎవరు ఇవ్వరని గుర్తుంచుకోండి. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీబ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచార వంటి విషయాలను అడిగినప్పుడు ముందుగా అడిగేవారి రెసిడెన్సియల్స్, పూర్వాపరాలు చూడండి. అసలు మీకుఎవరు.?ఎందుకు ఫోన్ చేశారు ?. నాఫోన్ నంబర్ మీకు ఎవరిచ్చారు అని ప్రశ్నలు అడగండి వారిచ్చిన సమాధానాలు సంతృప్తిగా లేకున్నా. వారితడబడ్డా వారికాల్ డిస్కనెక్ట్ చేయడం మంచింది.

### రోజుకు వేలల్లో సంపాదించొచ్చు అంటూ బురిడీ
### అమాయకుల నుంచి లక్షల్లో దండుకుంటున్న కేటుగాళ్లు
### అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త: ఫలానా కంపెనీలో పెట్టుబడులు పెడితే రెట్టింపు ఇస్తాం. ఫలానా షేర్లుకొంటే పదిరెట్ల లాభం వంటి ఆకర్షణీయ ప్రకటనలు చూసి మోసపోవద్దు. ఈజీ మనీకి అర్రులు చాచవద్దు. ఏదేని సంస్థలో పెట్టుబడి పెట్టాలనుకున్నప్పుడు లేదా షేర్లు కొనుగోలులో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఆ కంపెనీ నిజంగా ఉందా. సదరు ప్రకటన ఎవరిచ్చారు. షేర్ మార్కెట్‌లో పెట్టబడులు రిస్క్‌తో కూడుకున్నవి కావున ఎవరూ మీకు ఊరిక లాభాలు ఇవ్వరని గ్రహించాలి. ప్రముఖ కంపెనీలలో ఫ్రాంఛైజీలలో పెట్టుబడులని ఫోన్‌లు చేసి ఊరించి ముందుగా తమ ఖాతాలలో అంది నంత డబ్బులు వేసుకుంటారు. ఆతర్వాత ఫోన్ ఆతర్వాత ఫోన్ చేసినా సమాధానం కరువవుతుంది. సెల్ టవర్ల ఏర్పాటు తక్కువ వడ్డీలోన్‌లు ఇప్పించడం, ప్రభుత్వ ఉద్యోగాలంటూ ఇలా దొరికిపోతే.. అలా మోసాలు చేస్తారు. మోసగాళ్ల ఫోన్, ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా ముందుగా బాధితుడిని అప్రోచ్ అవుతారు. వెంటనే వారి ఎత్తును పసిగడితే మోసపోకుండా ఉండవచ్చు.

**స్కీమ్‌లో చేరిపిస్తే కమీషన్ ఇస్తాం..** షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో మోసాలకు పాల్పడుతుంటారు. మీతరపున తాము షేర్‌లను కొని ఎక్కువ లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించి మోసం చేస్తారు. అమెరికాకు చెందిన ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెడితే ప్రతిరోజూ డాలర్లతోపాటు ఏడాది తరువాత పెట్టిన పెట్టుబడి రెండింతలు వస్తుందని అమాయకులను ముంచుతారు. రెండేళ్ల క్రితం గ్రీన్‌గోల్డ్ బయోటెక్ పేరుతో కంపెనీ ప్రారంభించారు. పల్లీలనుంచి నూనెతీసి కంపెనీకి ఇవ్వాలి. నూనెతోపాటు పిప్పి కూడా కొనుగోలు చేస్తామని ప్రకటనలు ఇచ్చారు. కిలో నూనెకి రూ.10,పిప్పికి మరో 50ఇస్తాం అని చెప్పారు. సగానికి సగం లాభం ఉంటుందని నమ్మించారు. లక్షపెట్టుబడితో ఏడాదిలో రెడు లక్షలు రూపాయలు సంపాదించొచ్చునని ఆశ పెట్టారు. అంతేకాదు స్కీమ్‌లో మరొకరికి చేర్పిస్తు 20వేలు కమీషన్ ఇస్తామని కూడా ఆఫర్ చేశారు. దీన్ని నమ్మిన ప్రజలు భారీఎత్తున పెట్టుబడులు పెట్టారు. కష్టమర్లను నమ్మించడానికి బాండ్ పేపర్లపై అగ్రిమెంట్ కూడా రాసిఇచ్చారు. తమ కంపెనీ బంగారంలో పెట్టుబడులు పెండితే లాభాలంటూ సెంటిగ్రాం ప

డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన సంస్థలు ఉన్నాయి.



### నగరంతో పాటు శివారు ప్రాంతాలను సుందరీకరణ చేయడమే
## ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : మంత్రి కెటిఆర్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త : నగరంతో పాటు శివారు ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేసి అత్యంత సుందరికరణ చేయడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పుర పాలకశాఖ మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైలాసవాసం గ్రేవి యార్డ్, కెపిహెచ్‌బి 9వ ఫేజ్ ఇండోర్ స్టేడియం భువన విజయం గ్రౌండ్ వద్ద ఇండోర్ స్టేడియంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి పురపాలక శాఖమంత్రి కెటిఆర్ ప్రారంభించారు. నియోజకవర్గంలో 28కోట్ల 51పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బాలాజీనగర్ డివిజన్‌లో 9కోట్ల 80లక్షల రూపాయలతో ఐడియల్ చెరువుల సుందరీకరణ పనులకు, 2కోట్ల రూపాయలతో పార్కు పనులకు, బోయిన్‌పల్లి డివిజన్‌లోని 5కోట్ల 55లక్షల రూపాయలతో బోయిన్ చెరువు సుందరీ కరణకు, 2కోట్ల 56లక్షలతో శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంబిపూర్‌రాజు, డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పోరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వారి బాగోగులు తెలుసుకొని ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యేని కలవమని సూచించారు. అనంతరం ప్రతిడివిజన్‌లో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో కలిసి అడపడుచులతో, యువకులతో సెల్ఫీలు దిగుతూ ముచ్చటించారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే మాధవరం

**కెటిఆర్‌కు అసమ్మతి సెగ..** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన పురపాలకశాఖ మంత్రి కెటిఆర్‌కు అసమ్మతిసెగ ఎదురైంది. మేడ్చల్ జిల్లా బిజెపి నాయకలు పలు ప్రాంతాలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా కోంత గందరగోళం ఏర్పడింది.

### వికలాంగుల సాధికారత శాఖ ఏర్పాటుపై హర్షం

సైఫాబాద్, డిసెంబర్ 2 ప్రభాతవార్త : మహిళ, శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల విభాగాన్ని వేరుచేయడం పట్ల వికలాంగుల సలహా సంఘం సభ్యుడు నార నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ వికలాంగుల సాధికారత శాఖను స్వతంత్రంగా ఏర్పాటు చేయడాన్ని స్వాగతించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు నార నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎరువు తయారీ ప్లాంటును సందర్శించిన విద్యార్థులు



మణికొండలోని చెత్త నుంచి కంపోస్టు ఎరువును తయారు చేస్తున్న ప్లాంటును పరిశీలిస్తున్న విద్యార్థులు

నార్సింగి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : మణికొండ మున్సిపా లిటీ పరిధిలో ఉన్న ఎరువు తయారీ ప్లాంటును స్థానికంగా ఉన్న శ్రీ గాయత్రీ టెక్నో స్కూల్ విద్యార్థులు సందర్శించారు. చెత్త సేకరణ, చెత్త నుంచి ఎరువును తయారు చేసే విధానంను మణి కొండ మున్సిపల్ కమిష నర్ ఫల్గుణ్ కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. భవిష్యత్తు అంతా వారిదేనని, వారికి సరైన మార్గ నిర్దేశం చేస్తే మంచి సమాజం తయారవుతుందన్నారు. చిన్నారులను మంచి మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, గురవులదేనని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎక్కడైతే నీరు, చెత్త నిలువ ఉంటాయో అక్కడే అంటు వ్యాధులను కలిగించే బ్యాక్టీరియాలు, వైరస్‌లు తయారవుతాయన్నారు. ఇంటిలోని చెత్తను ఎత్తి రోడ్లపై వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. పరిశుభ్రతను పాటించడం ఎవరికి వారు తమ బాధ్యతగా భావించాలని తెలిపారు. ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి సహజమైన ఎరువులను తయారు చేసుకొని, పెరట్లో పెంచుకునే మొక్కలకు వేయవచ్చుని, ఈ పద్దతిని ఆసక్తి ఉన్న వారికి నిపుణులతో ఉచితంగా నేర్పిస్తామన్నారు. ఎరువు తయారీ విధానంను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

### హోమ్ ట్యూషన్‌కు వెళ్లిన యువతి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: హోమ్ ట్యాషన్ చెప్పడానికి వెళ్ళిన యువతి అదృశ్యమైన సంఘటన శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపోచంపల్లి లక్ష్మీనగర్‌కు చెందిన సారికహోమ్ ట్యూషన్స్ చెప్పుకుంటూ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తుంది.సారిక ఇంటి సమీపంలోనే హోమ్ ట్యూషన్ చెప్పడానికి వెళ్తుండేది. ప్రతి రోజులాగే గత నెల30వ తేదీ హోమ్ ట్యూషన్ చెప్పడానికి వెళ్ళిన సారిక అర్ధరాత్రి సమయంలో కూడా ఇంటికి రాకపో వడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల,బంధువుల ఇళ్ళ వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. అయితే అదే రోజు రాత్రి 8గంటల సమ యంలో సారిక తన అక్క సబిత వాట్సప్‌కు అఖిల్ వచ్చాడని మెసేజ్ పెట్టి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుంది. మరుసటి రోజు ఉదయం ఈనెల 1వతేదీ గురువారం ఘట్ కేసర్‌లోని ఓయో రూమ్ నుంచి మళ్ళీ సారిక అక్క ఫోన్‌కు లొకేషన్ షేర్ చేయడంతో కుటుంబ సభ్యులు ఘట్‌కేసర్ వెళ్ళి ఓయో హోటల్ గదిలో, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు గుండ్ల పోచంపల్లిలో నే నివాసం ఉంటున్న అఖిల్‌పై తమకు అనుమానం ఉన్నట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### బ్రాహ్మణులపై దాడులు సరికాదు

సైఫాబాద్, డిసెంబర్ 2 ప్రభాతవార్త : బ్రాహ్మణ సామాజిక వర్గమే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. బ్రాహ్మణ అధికారులు, అధ్యాపకులకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను నిలువరించాలని సమాఖ్య చైర్మన్ చక్కిలం సుధాకర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ ఢిల్లీ జెఎన్‌యులో బ్రాహ్మణ వర్గానికి చెందిన సిబ్బందిపై జరిగిన దాడులను తప్పుపట్టారు. సమాజ సంక్షేమం కోసం సేవలందించే బ్రాహ్మణులను అణచివేసేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. యూనివర్సిటీలతోపాటు ప్రభుత్వ శాఖలలో బ్రాహ్మణ యంత్రాంగం స్వేచ్ఛగా తమ విధులు చేసుకునేలా పాలకులు చర్యలు తీసుకోవాలని, ఢిల్లీ యూనివర్శిటీలో దాడులకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయడంతోపాటు అందరిని సంఘటితం చేసి వర్గ వివక్షకు వ్యతిరేకంగా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉద్యమిస్తుందని చక్కిలం సుధాకర్ స్పష్టం చేశారు.

### ఈవ్‌టీజింగ్ కేసులో 8 రోజుల జైలు శిక్ష

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఓ యువతిని వేధిస్తున్న కేసులో ఒక వ్యక్తికి 8 రోజుల జైలు శిక్షను విధిస్తూ నాంపల్లి 5వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పును వెలువరించారు. చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని రిసాల ప్రాంతానికి చెందిన అశోక్‌రెడ్డి ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఓ యువతిని వేధిస్తున్న విషయంపై పోలీసులు కేసును నమోదు చేసుకుని సదరు వ్యక్తిని అరెస్టు చేశారు. అశోక్‌రెడ్డిని కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి 8 రోజులు జైలుశిక్షను విధిస్తూ తుది తీర్పును ఇచ్చారు. ఈ విధంగా మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా ఇదే విధంగా చట్టపరంగా శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ హెచ్చరించారు.

### కొమురెల్లి మల్లన్న కల్యాణానికి మంత్రికి ఆహ్వానం

కంటోన్మెంట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఈ నెల 18న జరుగనున్న కొమురవెల్లి మల్లన్న కళ్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శుక్రవారం ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. స్వామి వారి ప్రసాదాలను కమిటీ సభ్యులు మంత్రికి అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండో మెంట్ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ, ఆలయ కమిటీ సభ్యులు సాయి యాదవ్, సౌజన్య రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.



మంత్రి తలసానికి ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న కొమురవెల్లి ఆలయ కమిటీ సభ్యులు

### అంగరంగ వైభవంగా
## శ్రీ కాళీమాత మందిరం ప్రతిష్ఠాపన మహోత్సవం



చార్మినార్, డిసెంబరు 2 ప్రభాతవార్త : హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద శ్రీ కాళీ మాత మందిరం మూడవ ప్రతిష్టాపన మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి ప్రతినిధులు తెలిపారు.నరకూడ్‌లో శ్రీ కాళీమాత మందిరాన్ని కలకత్తాలోని శ్రీ దక్షిణేశ్వర కాళీమాత మందిరం తరహాలో నిర్మించారు.వచ్చే సంవత్సరం జనవరి నెల చివరి వారంలో రెండు రోజుల పాటు నరకూడ్‌లోని శ్రీ కాళీమాత మందిరంలో పెద్ద ఎత్తున మందిరం మూడవ సంవత్సరం ప్రతిష్టాపన మహోత్సవాలను జరపనున్నామని వారు తెలియజేశారు.దాదాపు ఎకరం స్థలంలో శ్రీ కాళీమాత మందిరాన్ని ఘాన్సీబజార్ డివిజన్‌లో నివాసం ఉంటున్న బెంగాలీలు నిర్మించారు.రెండు వేల పదకొండుసంవత్సరంలో మందిరం నిర్మాణ పనులు ప్రారంభించగా రెండు వేల ఇరవై సంవత్సరంలో పూర్తియ్యాయి.జనవరి నెల చివరి వారంలో జరగనున్న మందిరం ప్రతిష్టాపన మహోత్సవాలలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని మందిరం కమిటి ప్రతినిధులు తెలిపారు.

### కొత్తగా పోలీసులోకి వస్తున్న మహిళలకు శ్యామల ఆదర్శం
#### అడిషినల్ ట్రాఫిక్ డీసీపీ రంగారావు

బేగంపేట డిసెంబరు 2,ప్రభాతవార్త : కొత్తగా పోలీసు డిపార్ట్‌మెంట్ లోకి వస్తున్న మహిళలకు శ్యామల ఆదర్శం కావాలని ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ సాలె రంగారావు అన్నారు.శుక్రవారం బేగంపేట లోని తన కార్యాలయంలో ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ రంగారావు జ్యోతీబాయి పూలే అవార్డు గ్రహీత అయిన హెడ్‌కానిస్టేబుల్ శ్యామల ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి,మొక్కను అందజేసి సత్కరించారు.అభినందించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఇప్పటికే బుల్లెట్ మహిళా పోలీస్ గా శ్యామల పేరు తెచ్చుకున్నారని, విధులలో ఆమె చూపుతున్న ధైర్యం కొత్తగా వచ్చే వారికి స్ఫూర్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఐ ఇన్స్‌పెక్టర్ నాగరాజు,ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్ తదితరులు ఉన్నారు.



జ్యోతీబాయి పూలే అవార్డు గ్రహీత శ్యామలను సత్కరిస్తున్న అడిషినల్ ట్రాఫిక్ డీసీపీ రంగారావు

### మహబూబ్‌నగర్ సిఎం కెసిఆర్ సభకు భారీగా తరలిరావాలి

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో డిసెంబరు 4న సిఎం కెసిఆర్ సభకు భారీఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ ముఖ్యనాయకులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎం.రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డితో పాటు పార్టీ సీనియర్ నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, నేతా శ్రీనివాస్, సయ్యద్ అస్లమ్, ఖధీర్, ఆకుల శ్రీనివాస్, గుండు జగదీశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, రవిశంకర్ గుప్త, పిఎస్.శ్రీనివాస్, ఎస్టీ.ప్రేమ్, ఎయిర్‌టెల్ రాజు, ముదిగొండ మురళీ తదితరులు పాల్గొన్నారు. అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈసభకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, తరలిరావాలని పిలుపునిచ్చారు.



ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

### కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలి
#### వికాస్ మంచ్

కంటోన్మెంట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ ఎంసీలో విలీనం చేస్తే సమస్యలు పరి ష్కారం కావడంతోపాటు కంటోన్మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందని వికాస్ మంచ్ సంస్థ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు తెలిపారు. కంటోన్మెంట్‌ను జిహెచ్ ఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి సంవత్సరం పూర్తైన సందర్భంగా శుక్రవారం మహేంద్రహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోని 62 కంటోన్మెంట్ బోర్డు ప్రతినిధులతో జూమ్ మీటింగ్‌లు నిర్వహించామన్నారు. వీటిపై అనేక సెమినార్‌లు ప్రజలను చైతన్యం చేసేందుకు సభలు, సమావేశాలు నిర్వహించామన్నారు. కంటోన్మెంట్‌లో కీలకమార్పులు ఉన్నందు వల్ల, జిహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు అనుకూల పవ నాలు వీస్తున్నందు వల్ల కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించలేక పోతుందన్నారు. అందువల్ల నామినేటెడ్ మెంబర్‌ను నియమించిందన్నారు. ఈ నెల 7న జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశంలో కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు బిల్లు ఆమోదం పొందే అవకాశాలున్నాయన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీలతో, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, ప్రజలు, రాజకీయనాయకులతో చర్చించి అభిప్రాయాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు వికాస్ మంచ్ ప్రతినిధులు మహ్మద్ ఫసీ, అరుణ్ యాదవ్, అంబాల శ్రీనివాస్, దామోదర్, గిరి, రాజు, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్న వికాస్ మంచ్ ప్రతినిధులు ఏబేలు, సంకి రవీందర్

### వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి
#### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, డిసెంబర్ 2 ప్రభాతవార్త: హబ్సిగూడ స్ట్రీట్ నెం.8లో ఉన్న వీది వ్యాపారులు సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొ న్నారు. ఈ మేరకు శుక్రవారం పలువురు వీది వ్యాపారులు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలపై వివరించారు. తమ వ్యాపారాలను సాఫీగా కొనసాగించడానికి స్ట్రీట్ వెండర్స్ గుర్తింపు కార్డులను ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. సంభందిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానిని వారికి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి తమ సమస్యను తెలుపుకుంటున్న స్ట్రీట్ వెండర్లు

#### ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డిని సన్మానించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్‌రెడ్డిని శుక్రవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయాని వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డిని టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్‌రెడ్డి తో కలిసి ఆమె శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

## ముందుకు సాగని పనులు?

ఖైరతాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలోని బుడగజంగం బస్తీలో గతవారం రోజుల క్రితం డ్రైనేజి పనులకు శంకుస్థాపన జరిగినా ఇంతవరకు ఆ పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఇబస్తీ కోసం గతంలో నెలన్నర రోజు క్రితం డ్రైనేజీపైపులు రోడ్డుపైనే పెట్టడం జరిగింది. ఇటీవల స్థానిక ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనుల నిమిత్తం శంకుస్థాపన చేయడం జరిగిందని కొందరు మహిళలు విచారం వ్యక్తం చేస్తు న్నారు. అయితే ఇంకెంతకాలం పెండింగ్‌లో ఇలాంటి పనులు ఉంటాయని, వెంటనే తగిన చొరవ తీసుకుని డ్రైనేజి పనులు ప్రారంభించాలని బుడగజంగం బస్తీవాసులు అధికారులను కోరుతున్నారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

ఖైరతాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: అప్పపీడన ద్రోణి కారణంగా చలి తీవ్రత ఇటీవల కొద్దిరోజులు విపరీతంగా ఉంటోందని, చిన్నారుల నుంచి వృద్ధులు అనగా పెద్దల ఎరకు పలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవ్వాల్సి వస్తోందని స్థానికంగా బస్తీల, కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రులలో అధిక శాతం జ్వరం, దగ్గు, జలుబు తదితర వంటివి పట్టి పీడిస్తు న్నాయంటున్నారు. చలికాలం వీటికి తోడు, చలి తీవ్రత అధికంగా ఉండడం వలన సర్ది, జ్వరం వంటివి వస్తున్నాయని ఆస్పత్రుల వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉండటే రాబోయే రోజులె లా ఉంటాయోనని జనం మరింత భయందోళనకు గురవుతున్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా సూత్రాలను పాటించాలి : ఎస్ఐ ఉమా మహేశ్వరీ



కంటోన్మెంట్ బోర్డు డిపో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎస్ఐ ఉమా మహేశ్వరీ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు రోడ్డు భద్రతా సూత్రాలను తప్పని సరిగా పాటించాలని గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎస్ఐ ఉమా మహేశ్వరీ సూచించారు. శుక్రవారం కంటోన్మెంట్ డిపో డ్రైవర్లకు రోడ్డు భద్రతలపై, రోప్ అపరేషన్లపై సూచించారు. బస్సులను బస్ బేలోనే నిలుపాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్ల వద్ద స్టాప్‌లైన్ దాటకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆదిల్ అక్తర్, కంటోన్మెంట్ డిపో కంట్రోలర్ ఆర్.ఎస్.రెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిపనులను చేపట్టడంజరుగుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. డివిజన్ పరిధిలో మురుగునీటి పైపులైన్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌పరిధిలో మంచినీటి, మురుగునీటి, వర్షంనీటి కాలువల పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా డివిజన్‌లో అర్హులైన వృద్దులకు, వితంతువులకు, ఆసరా ఫించన్లు అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్‌ఖాదిర్, హాబీబ్‌ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



పూల్‌బాగ్ బిజెపి దళితమోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా

బేగంబజార్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: గన్‌ఫౌండ్రి డివి జన్ పరిధిలోని ప్రజా సమస్యలను అంచెలంచె లుగా పరిష్కరించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని బిజెపి దళితమోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా అన్నారు. డివిజన్ పరిధిలోని పూలబాగ్, బ్యాండ్‌లైన్ తదితర బస్తీలల్లో పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివి జన్‌లో నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల ను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్ల నిండి యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.

## దుప్పట్లు పంపిణీ

నిజాంపేట్, డిసెంబర్2 ప్రభాతవార్త: కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్‌పై నివసించే అభాగ్యులకు, అంధ కళాకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు దాసినాగరాజు మాట్లాడుతూ చలికాలంలో ఫుట్‌పాత్‌పై నివసించే ప్రజలు చలితీవ్రతకు తీవ్ర ఇబ్బందులుపడుతుండడం గమనించి వారికి తమవంతు సహాయంగా సుమారు వంద మందికిపైగా దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. గత రెండు రోజుల నుంచి మణికొండ, జెఎన్టీయూ హైటెక్‌సిటీ, మియాపూర్, నిజాంపేట్ ప్రాంతాలలోని యాచకులకు, అంధకళాకారులకు సుమారు 25వేల రూపాయల ఖర్చుతో నాణ్యమైన రగ్గులు(దుప్పట్లు) పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజల సహకారంతో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య సొసైటీ ప్రతినిధులు ప్రకాష్, రవి, రాంబాబు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నిజాంపేట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కూకట్‌పల్లి డివిజన్‌లోని మియాపూర్ సబ్ స్టేషన్ ఏడీఈ కార్యాలయంలో శనివారం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు నిర్వహించ బడునని ఏడీఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ పరిష్కార వేదికలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, అంతరాయం విద్యుత్ మీటర్, విద్యుత్ బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసులు తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు.

## బాచుపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేపడుతున్న సీఐటీయూ నాయకులు

నిజాంపేట్, డిసెంబర్2 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి మండలంలోని పారి శ్రామిక ప్రాంతంలో శుక్రవారం సీఐటీయూ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా మండల సీఐటీయూ కో-కన్వీనర్ వెంకటరాజం మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను కట్టు బానిసలుగా మార్చే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుండడంతో దేశంలో ఆకలి మంటలు చెలరేగుతున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర ధరలు కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. 4లేబర్ కోడ్‌లను యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలు తీసుకువచ్చారని వాటిని వెంటనే రద్దు చేయాలని, దేశంలో ఆకలిమంటలు చల్లారాలంటే బిజెపి ప్రభుత్వాని గద్దె దింపాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు ఎల్లమ్మ, పెంటమ్మ, పెంటయ్య, లక్ష్మీ, శ్రీను, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్నాం



జిల్లా అధ్యక్షులు ఎస్.ఎంముజీబ్‌హుస్సేనీ కలిసిన ప్రభుత్వ ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 2ప్రభాతవార్త: గత రెండు సంవత్సరాలుగా కారుణ్య నియామకాల కోసము ఎదురు చూస్తున్నామని, తమ కుటుంబాలు ఆరికంగా చితికిపోయి నానా కష్టాలు పడుతున్నామని హైదరాబాద్ జిల్లా టిఎన్‌జిఒ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ కలిసి మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాంపల్లిలోని జిల్లా కార్యాలయంలో ముజీబ్ హుస్సేనీ కలిసి తమ బాధను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్న ఖాళీగా ఉన్న ఖాళీలన్ని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తున్నందున, ప్రభుత్వము కారుణ్య నియామకాల కోసం ప్రత్యేకంగా జి.ఓ ఇచ్చిందన్నారు. అందువల్ల ప్రతిజిలా కలెక్టర్లుకు ఐదు సూపర్ న్యూమరీ పోస్టులల్లో కారుణ్యనియమాలు చేసి అధికారం ఉందన్నారు. న్యూమరీ పోస్టు భర్తీగానే తిరిగి ప్రభుత్వ అనుమతితో మరో ఐదు పోస్టుల భర్తీ చేస్తారన్నారు. బాధిత కుటుంబాల బాధలు వినిచలించిన ముజీబ్ ఈవిషయాన్ని కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.రాజేందర్, కార్యదర్శి ఆర్.ప్రతాప్‌లకు విన్నవించనున్నట్లు తెలిపారు.

## 26 కోట్ల 89 లక్షల రూపాయల విద్యుత్ బిల్లులు వసూళ్లు : చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్



చార్మినార్, డిసెంబరు 2 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారులు సకాలంలో కరెంట్ బిల్లులు చెల్లించాలని టిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. నయాపూ ల్‌లోని చార్మినార్ డివిజనల్ కార్యాలయంలో ఆయన పాతబస్తీకి చెందిన విద్యుత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు నెలలో 25 కోట్ల 49 లక్షల రూపాయలు విద్యుత్ బకాయిల వసూళ్ల డిమాండ్ ఉండగా 26 కోట్ల 89 లక్షల రూపాయల విద్యుత్ బిల్లులు వసూళ్లు అయ్యాయని తెలిపారు. నవంబరు నెలలో మొగల్‌పుర విద్యుత్ కార్యాలయం పరిధిలో 3 కోట్ల 38 లక్షల రూపాయలు, చార్మినార్ విద్యుత్ కార్యాలయం పరిధిలో 3 కోట్ల 30 లక్షల రూపాయలు, హుస్సేనీఆలం వి ద్యుత్ కార్యాలయం పరిధిలో 2 కోట్ల 42 లక్షల రూపాయలు, ఛత్రినాక విద్యుత్ కార్యాలయం పరిధిలో 2 కోట్ల 39 లక్షల రూపాయల విద్యుత్ బిల్లుల వసూళ్లు అయ్యాయని ఆయన తెలియజేశారు. పాతబస్తీలోని తొమ్మిది విద్యుత్ సెక్షన్ల పరిధులోని వినియోగదారులు ఎటువంటి ఆలస్యం చేయకుండ విద్యుత్ బకాయిలను చెల్లించాలని కోరారు. వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే ఆయా సెక్షన్ పరిధిలోని అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. పాతబస్తీలోని తొమ్మిది విద్యుత్ కార్యాలయాల పరిధులలో 48 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు రావలసి ఉందని డిఇ లింగయ్య గౌడ్ తెలియజేశారు. ఈ సమావేశంలో చార్మినార్ ఎడిఇ విజయ్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి : రామక్రిష్ణ

కంటోన్మెంట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె. రామక్రిష్ణ తెలిపారు. శుక్రవారం 3వ వార్డులోని మరెమ్మ దేవాలయం వద్ద చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె.మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్‌లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజలు సరి పడు మంచినీరు అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, అనురాధ, అరుణ్, రమేశ్, వినోద, దయానంద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్‌పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్

హైదరాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని చప్పల్‌బజార్‌లోని నాలాబస్తీలో నూతంగా నిర్మించబోయే డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి స్థానిక కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం చప్పల్‌బజార్, కుద్బీగూడ, మోతి మార్కెట్ ప్రాంతాలల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ బోరు మరమ్మత్తులు చేయించాలని, నూతనంగా విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని, గల్లీల్లో సీసీరోడ్లు వేయించాలని, ఇక్కడ ఉన్న చెత్తకుండీని మరోచోటికి తరలించాలని కోరారు. సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరల్లో సమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కన్నె రమేశ్ యాదవ్, టిఆర్ఎస్ నేత దిడ్డి రాంబాబు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేక ఏర్పాటు చేయడం అభినందనీయం

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: స్త్రీశిసంక్షేమ శాఖలో విలీనంచేసిన వికలాంగుల సంక్షేమ శాఖను రద్దు చేసి ప్రత్యేక శాఖగా కనసాగించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్డీ) అనేక పోరాటాల ఫలితంగానే వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డీఫ్(డిఎస్డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్ వి.భారతి, ఉపాధ్యక్షుడు కాటమోని వెంకటేష్ వివరించారు. ప్రత్యేక శాఖ ప్రకటించిన సిఎం కెసిఆర్‌కు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనేక దశాబ్దాల కాలం పాటు ఉద్యమాలు చేసి సాధించిన వికలాంగుల సంక్షేమ శాఖను స్త్రీశిసంక్షేమలో విలీనం చేయడం ద్వారా వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేసిన ఉద్యమాల ఫలితంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ రోజుల నుంచి డిపార్ట్‌మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫన పర్సన్ విత్ డిజేబిలిటీ సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్‌జెండర్స్ పర్సన్స్, వయోవృద్దుల సంక్షేమ శాఖగా మారుస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు నిర్ణయం విశేషం



మాట్లాడుతున్న బాలగౌనీ బాల్‌రాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: దళిత బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, గడ్డమీది విజయకుమార్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. 350 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యాన్ని స్థాపించిన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కీర్తించారు.

## తెలుగువారి హృదయాల్లో ఘంటసాల, సావిత్రి చిరస్థాయిగా ఉండిపోతారు

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: తెలుగువారి హృదయాల్లో ప్రఖ్యాత గాయకులు ఘంటసాల, మహానటి సావిత్రి తెలుగువారి హృదయాల్లో నిలిచి ఉంటారని దూరదర్శన్ విశ్రాంత న్యూస్‌రీడర్ విజయదుర్గ అన్నారు. అమ్మ కళావాహిని ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో సుస్వరాల విరిజల్లు ఆకాశవీధిలో అందాల జాబిలి శీర్షికన ఘంటసాల శతజయంతి, సావిత్రి జయంతి సభ జరిగింది.

# ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాది

**బిజెవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్**

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ఓటు మక్కు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిలాంటిదని బిజెవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీలో డివిజన్ బిజెపి అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ఓటరు నమోదు ప్రక్రియను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమార్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా అధికారులు కూడా చూసుకోవాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిలాంటిదని, ఓటు అనే ఆయుధాన్ని వాడుకోవడం కోసం ఓటు నమోదు చేసుకోవాలన్నారు. తెరాస ప్రజాప్రతినిధులు అధికారులు ఒక్కటై బిజెపి అనుకూలత ఓటర్లను తొలగించే ప్రయత్నం చేస్తారు కాబట్టి అప్రమత్తంగా ఉండాల న్నారు. చదువుకున్న ప్రతిఒక్కరూ టెక్నాలజీని ఉపయోగించుకుని మొబైల్‌లో ఓటరు హెల్ప్‌లైన్ ఆప్ సహాయంతో ఓట్లకు సంబంధించిన పలు సమస్యలను పరిష్క రించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు శ్రీనాథ్, బిజెపి ప్రధాన కార్యదర్శిరాజు, మహిళ నాయకురాలు కవిత, అనిత, మధుసుధన్ రెడ్డి, రామచంద్రుడు, రమేష్, అంజి పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ పథకం దేశంలోనే అద్భుతమైన పథకం

## 7 లక్షల 18 వేల 69 మంది లబ్ధిదారులకు అందిన గొర్రెలు



మహారాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులను సన్మానిస్తున్న దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్

మెహిదీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో యాదవ కురుమ కులస్థులకు ప్రభుత్వం అమలుచేస్తున్న గొర్రెల పంపిణీ పథకం దేశంలోనే అధ్బుతమైన పథకమని తెలంగాణ రాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ అన్నారు. యాదవ కురుమ కులస్థులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గొర్రెల పంపిణీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్ గొర్రెల, మేకల అభివృద్ధి కార్యలయంలో తెలంగాణ రాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్‌ను మహారాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎం.డీ. డాక్టర్ శశాంక్‌కాంబ్లే అధికారుల బృంధం మర్యాదపూర్వకంగా కలిసి గొర్రెల పంపిణీ పథకం రాష్ట్రంలో అమలవుతున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో రెండు విడతలలో కలిపి పథకం అమలుకు రూ.12 వేల కోట్లు ఖర్చుచేసిందని వివరించారు. మొదటి విడతలో భాగంగా 3,60,098 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేసామని, రెండవ విడతలో భాగంగా 3,57,971 మంది లబ్ధిదారులకు గొర్రెలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు 75శాతం సబ్సిడీ అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 సంచార పశువైద్యశాలలను అంవుబాటులోకి తెవడంతో పాటు వీటి ద్వారా గొర్రెల మంద ఉన్నచోటుకే ఔషధాలు, నట్టలమందులు, టీకాలు, గడ్డి విత్తనాలను సరఫరా చేస్తున్నామని ప్రతి గొర్రెకు ప్రభుత్వ ప్రీమియంతో భీమా సౌకర్యం కూడ కల్పించడం జరిగిందని తెలిపారు. వీరివెంట తెలంగాణ పశుసంవర్థక శాఖ ఎం.డి. డాక్టర్ ఎస్.రామచందర్ ఏడీలు సత్యనారయణ, వెంకటయ్య గౌడ్, సాయిరాజ్, మనోజ్, రాజు, కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు, జాబితా పరిశీలన ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్**

హైదరాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త : డిసెంబరు 3, 4 తేదీలలో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఓటరు నమోదు, జాబితా పరిశీలన ప్రత్యేక క్యాంపెయిన్ సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2023 జనవరి 1, నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరు నమోదు, ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో తమ సమీప పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటరు జాబితాలో పేరును పరిశీలన చేసుకుని తప్పులుంటే అక్కడికక్కడే సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. తమ పేర్లనే కాకుండా మీ కుటుంబ సభ్యుల పేర్లు సరిచూసుకోవాలని కమిషనర్ కోరారు. బూతుస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండటమే కాకుండా సంబంధిత అన్ని ఫారాలు సిద్దంగా పెట్టుకోవాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా బిఎల్‌ఓలు, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ హెచ్చరించారు.

## బాగ్‌లింగంపల్లిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి హౌజింగ్‌బోర్డు క్వార్టర్స్‌లో 40 రోజుల పాటు అయ్యప్ప భక్తులకు నిర్వహించే 'అన్నప్రసాద వితరణ కార్యక్రమం' గురువారం గురుస్వాములు శంకర్, శ్రీనాథ్, వేణు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ వితరణ కార్యక్రమం 2023 జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా గురుస్వాములు శంకర్, వేణు, శ్రీనాథ్ మాట్లాడుతూ 40 రోజులపాటు ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అయ్యప్పస్వామి భక్తులకు భిక్షకు ఇబ్బంది కలగకుండా ఉండాలనే సంకల్పంతో ఈ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయ్యప్ప భక్తులందరు ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## రూ.82లక్షలతో గంథాలయం

చిక్కడపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయం పరిధిలోని శాఖా గ్రంథాలయాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి అన్నారు. గురువారం రామ్‌నగర్ డివిజన్ పరిధిలోని బాకారం వ్యాయాంశాల గ్రంథాల యాన్ని స్థానిక కార్పొరేటర్ రవిచారితో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ప్రసన్న రామ్మూర్తి మాట్లాడు తూ రూ.82లక్షల వ్యయంతో గ్రంథాలయాన్ని జి+1 భవనాన్ని అధునాతన వసతులతో నిర్మాణ పను లను పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం. సంక్షిప్త టెండరు ప్రకటన నం. 08/EE/PDSZ-I/GHMC/2022-23, తేది: 01.12.2022 (7రోజులు)
ఐటమ్ నం.(1) పనిపేరు : ప్రతిపాదిత 60 అడుగుల వెడల్పు రోడ్డు కొరకు జోహాబీ దర్గా వద్ద జంక్షన్ అభివృద్ధి క్రింద 20 సంఖ్యల ప్రభావిత ఆస్తుల కూల్చివేత. (2) సలోండ - ఓవైసీ కారిడార్ పై ఓవర్ నిర్మాణం కొరకు రోడ్డు వెడల్పు క్రింద ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ కొరకు RCC సంప్ పునర్నిర్మాణం. మొత్తం (రూ.లక్షల్లో) : (1) 12.00. (2) 24.50. 2 పనుల మొత్తం : 36.50. బిడ్స్ స్వీకరణ ప్రారంభ తేదీ/వివరి తేదీ మరియు సమయం : బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం. తేది: 03.12.2022 మ.01.00గం. డౌన్‌లోడ్ ముగింపు తేది: 12.12.2022 ఉ.11.30గం. బిడ్స్ స్వీకరణ చివరి తేది మరియు సమయం : తేది: 12.12.2022 మ.12.30గం. బిడ్ తెరవబడు తేది : 12.12.2022 మ.01.00గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం.: శ్రీ డి.సురేష్, EE, PDSZ-I/GHMC, ఆబిడ్స్, హైదరాబాద్. 7995009112. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రాజెక్టు డివిజన్, SZ-1, GHMC.
DIPR.No.9703-PP/CL/Advt/1/2022-23 తేది: 02.12.2022



**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, M.LAXMI D/o. M.RAMULU R/o. H.No. 18-7-609/B/1, Uppuguda, Hyd. Have Changed After Marriage My Name As "AKULA APARNA W/O. AKULA BABU RAO. (Ro.No.6144132)

★ I, MOHAMMED JAFFAR R/o,18-8-251/69-70,HABEEB NAGAR, RIYASATH NAGAR, Hyd, T.S, CHANGE NAME AS MOHAMMED JAFAR.

★ I, SUDHANSHU SUGANDHI, R/o.8-2-293/82/A/1055, Rd No.52, JUBILEE HILLS, HYD, T.S, CHANGE MY CHILD NAME FROM SHAURYA SUGANDHI TO GAURAV SUGANDHI S/o.SUDHANSHU SUGANDHI.

★I, MOAZZAM KHAN, R/o.19-2-81/B/28, Ranjan Cly, Jahanuma, Hyd, T.S, changed my name as MOUZZAM KHAN S/o. AZAM KHAN.

★ I, MOHAMMED MAZAHARALI R/o. 8-14-44, MUSTAFA NAGAR, FALAKNUMA, Hyd, T.S, CHANGE NAME AS MOHAMMED MAZHAR S/o.MOHAMMED ISMAIL.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD
E.P. No. 9 OF 2021
IN
Arbitration Proceedings in OP No.214/2011

Between:
M/s. Manapuram Finance Ltd. ...Decree Holder/Claimant
And
R. Ganesh another ...Respondents/Judgment Debtors
To,
Mr. R. Ganesh, S/o R. Manikyam, H.No.1-2-163, Kalasiguda, Secunderabad-03

**NOTICE**

Please take notice that the above named Decree Holder had filed the above EP to get a order of Civil Imprisonment under Order XXI Rule 37 of C.P.C. and the said EP is posted to 06.01.2023 for your appearance before the Hon'ble Court. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 06.01.2023 at 10.30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.

BY ORDER OF THE COURT
Sd/- SK AHMED SHAREEF
T SHAM KUMAR
Advocates
104, Yashasree Apartments, Vidya Nagar, Hyderabad-44
Cell No.9949218284



DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500001

Case No: OA. 332/2021

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

INDIAN BANK
VS
M/S. MN FOOD PRODUCTS & ANOTHER
To,
1) M/s. MN Food Products, rep by its proprietrix Smt. Gundluru Manasa Situated at 3 rd floor, 24-85/7, Laxminarayana Nagar Colony New IDA, Uppal, Hyderabad-500007
2) Smt. Gundluru Manasa D/o Sandrapalli Venkataiah, aged about 25 Years, Occ: Business, H.No. 7-51/E, Jai Santoshi Nagar Colony, Habsiguda, Hyderabad-500007

SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA/332/2021 was listed before Hon'ble Presiding Officer/Registrar on 30/08/2022. (Date of Filing/Last date of Hearing).
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 1,11,80,928/- (Rupees One Crore Eleven Lakhs Eighty Thousand Nine Hundred Twenty Eight only).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy there of furnished to the applicant and to appear before Presiding Officer on 05/01/2023 at 10:30A.M falling which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date 30-11-2022.
//BY ORDER OF THE REGISTRAR//
REGISTRAR
Debts Recovery Tribunal-2
Hyderabad

## పేద ఆడపిల్లల పెళ్ళిళ్ళకు సాయం చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే : విద్యా శాఖా మంత్రి సబితారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** పేద ఇళ్ళల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళకు భరోసా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలనీ అయితే ఈ పథకాలు దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శం అవుతున్నాయని వివరించారు. కాగా ఈ పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని స్థానికంగా ఒత్తిడిలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఫర్హానా నాజ్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్, ఎంఐఎం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు అధికారులకు పరిష్కరించాలని వినతి : శ్రీలత



విద్యుత్ అధికారులకు ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న శ్రీలత

**తుర్కయంజాల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలతఅనిల్‌కుమార్ సహకారంతో ఉమార్‌ఖాన్ గూడ కాలనీలలో నెలకొన్న విద్యుత్ సమస్యల గురించి అధికారులతో మాట్లాడి చైర్మన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహకారంతో నూతన ట్రాన్‌ఫార్మర్, ఔటర్ రింగ్ రోడ్ నుంచి అనాజిపూర్ వరకు విద్యుత్తు లైట్లకోసం అదే విధంగా కాలనీలలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం అంచనాల గురించి విద్యుత్ అధికారులకు ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని విద్యుత్ అధికారులకు శ్రీలత కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగేటి మనోహర్‌రెడ్డి, గొట్టే బిక్షపతి, పుట్టాల శ్రీకాంత్, పండుగల రాము, తుల శివగౌడ్, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి స్వంత భవనం కోసం కృషి : కార్పొరేటర్ అనిల్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ వినీత, కార్పొరేటర్ అనిల్

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 16వ డివిజన్ కిందకు వచ్చే పాష్ కాలనీ అంగన్‌వాడి కేంద్రానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కొత్త భవనం నిర్మాణం అయ్యేలా కృషి చేస్తున్నానని కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అంగన్‌వాడిలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ స్థానిక అంగన్‌వాడి కేంద్రం అద్దె భవనంలో ఇబ్బందికరంగా ఉండడం వల్ల స్వంత భవనం కోసం స్థలం కేటాయించాలని మంత్రిని కోరుతానని పేర్కొన్నారు. అనంతరం ఆయన గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ వినీతాదేవి, సూపర్‌వైజర్ జ్ఞానకుమారి, టీచర్ రూప, ఆయా పార్వతి, స్థానిక నాయకులు గుంషావళి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని ఇంటికి చేర్చిన పోలీసులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఒక వృద్ధురాలు తప్పిపోవడంతో స్థానిక నేతల సహకారంతో తిరిగి పోలీసులకు సమాచారం అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రామంతాపూర్‌కు చెందిన కమలమ్మ శుక్రవారం ఇంటి నుంచి బయటకు వచ్చి భరత్‌నగర్ సెయింట్ జాన్ స్కూల్ సమీపంలో కింద పడింది. దీంతో స్థానిక ప్రజాసంకల్పం నేతలు బాపట్ల కృష్ణమోహన్, మురళీధర్‌చారిలు గమనించి 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకుని అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక వైద్యమందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని వృద్ధురాలి ఆచూకీ కనుగోని బంధువులకు అప్పగించారు. సకాలంతో స్పందించిన ప్రజా సంకల్పం టీమ్‌ను అభినందించారు.

## ప్రత్యంగిరా ఆలయానికి భూమి పూజ



పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ వాణిదేవి, అరవింద్‌శర్మ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్‌లోని శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయం నిర్మాణం కోసం శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ముఖ్యఅతిధిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, జై శ్రీమన్నారాయణ, అనురాధ, కాలనీ ప్రెసిడెంట్ రామారావు, సెక్రటరీ సాయికుమార్, రంగారావు, అన్నపూర్ణ, మునిపల్లి శ్రీనివాస్, ములుగు మల్లికార్జున శర్మ పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయ భూముల రక్షణకు కృషి : బేతి



మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** రామంతాపూర్ శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ భూముల రక్షణకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, పలువురు ఆలయకమిటి నేతలతో కలిసి ఆలయ భూములను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్లికార్జునస్వామి ఆలయ భూములకు హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీరామకాలనీలో సర్వేనెం. 91/1, 91/2లోని సుమారు 33 గుంటల స్థలంలో ఆరు గుంటల స్థలం ఆక్రమణకు గురైందని, భగాయత్ పరిధిలోని సర్వేనెం.1లో ఉన్న ఒక ఎకరా 12 గుంటల స్థలంలో కొన్ని ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయం సమీపంలో ఉన్నవారి భూమి తీసుకుని వారికి మరో చోట స్థలం కేటాయించే విషయం పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిడివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి, ఆలయం క్లర్క్ శ్రీనివాస్‌రావు, పార్టీ నేతలు గరిక సుధాకర్, ఎం.డి.ముస్తాక్, నరసింహ, నరేష్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలన : కార్పోరేటర్ పన్నాల



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పన్నాల

**నాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** మల్లాపూర్‌డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో డ్రైనేజీ పనులను కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించించారు. అదే విధంగా స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ, మంచినీరు, సీసీ రోడ్డు సమస్యలను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులకు సంభందించి ప్రతిపాదనలను సిద్దం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శ్రవంతి, వర్క్ఇన్స్‌పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు పైళ్ల ప్రవీణ్, పొన్నాల మహేందర్, పొన్నాల రాజు, లాజరస్, యాకయ్య, వేణు, యునస్, అఫ్జల్, నాగరం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఏపి, తెలంగాణ ఎయిర్‌ఫోర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం




వాయుపురి ఆఫీసర్ కాలనీ దృశ్యం

**నేరేడ్‌మెట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ఫోర్స్ అసిసోయేషన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4వ తేదీనా వాయుపురిలోని రీక్రియేషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు టిజె రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి రెండు రాష్ట్రాల ఎయిర్‌ఫోర్స్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం నూతన మండలి సభ్యుల ఎన్నిక, అతిధి ప్రసంగాలు, సాంస్క్రతిక కార్యక్రమాలు చేపడతామన్నారు.

## రైతుల కోసం ఈ కేవైసీ కేంద్రాలు



ఈ కేవైసీ నమోదు చేసుకుంటున్న వ్యవసాయశాఖాధికారులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ నిధి ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బంధు కోసం పట్టాదారులు పాసు పుస్తకానికి ఆధార్ కార్డు అనుసంధానంచేసుకొని రైతులు తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కేవైసీ కేంద్రంలో అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. కోహెడలో పీఎం ఈ కేవైసీపై ప్రజలకు అవగాహన కల్పించి పలువురు రైతులతో ఈ కేవైసీ నమోదు చేయించారు. అర్హులైన రైతులంతా పిఎం ఈ కేవైసీ చేయించుకోవాలని లేనియెడల పీఎం కిసాన్ పథకం డబ్బులు రైతు ఖాతాల్లో జమకావన్నారు. ఈ కేవైసీని అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రంలో, అన్ని వ్యవసాయ శాఖ అధికారుల వద్ద గాని నమోదు చేసుకోవాలని తెలిపారు.

## వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడం అభినందనీయం :

**మలక్‌పేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** స్త్రీ, శిశు సంక్షేమ నుంచి వేరు చేసి వికలాంగుల సంక్షేమ, సీనియర్ సిటిజర్ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడ అభినందనీయమని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వేరుగా ఉన్న వికలాంగుల శాఖను 2016లో స్త్రీ శిశుసంక్షేమ శాఖలో విలీనం చేసినప్పటినుండి తమకు అన్యాయం జరుగుతుందని వికలాంగులు పలుమార్లు తనకు వినతి పత్రాలు అందజేశారని గుర్తు చేసారు. వికలాంగుల అభ్యర్థన మేరకు వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కేటాయించాలని కోరుతూ సిఎం కెసిఆర్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, హరీష్ రావు, కెటిఆర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రభుత్వం స్పందించి వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కేటాయించడం అభినందనీయమని కొనియాడారు.

## చర్చికాలనీలో రూ.35లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం : ఎమ్మెల్యే



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజితరెడ్డి

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని చర్చికాలనీలో రూ.35లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చర్చికాలనీలో ఇప్పటికే రూ.25లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేశామని, ఎంతో కాలంగా పెండింగ్‌లోఉన్న పనులు తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు సుధాకర్, జ్ఞానపాల్‌రెడ్డి, రాయన్న, దామస్, శాంతయ్య, అలెగ్జాండర్, సతీష్, శౌరయ్య, అలీమ్, చిన్నారావు, బొక్క సురేష్, బాల డేవిడ్, లూకాస్, వినోద్, జోసెఫ్, అందోనిరెడ్డి, కృష్ణప్రియ, రత్నారెడ్డి, రాజు, సందీప్, భాస్కర్, టిఆర్ఎస్ నేతలు సంతోష్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి,గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సరూర్‌నగర్ మండల విద్యాధికారికి శుక్రవారం రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నియమ నిబంధనలను అతిక్రమిస్తూ కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయా విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మారం శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు సిల్వర్ అనిల్‌కుమార్, జిల్లా ఎడ్యుకేషనల్ కన్వీనర్ జయసాయి, జిల్లా ప్రోటోకాల్‌సెల్ కన్వీనర్ శివకుమార్ పాల్గొన్నారు.

## అభివృది పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై మండిపాటు : ఎమ్మెల్యే



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బేతి, కార్పోరేటర్ శాంతి

**నాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** నాచారం డివిజన్‌లో కొనసాగుతున్న వివిదఅభివృద్ధి పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాచారం పెద్దనాలా సమస్యను తెలుసుకునేందుకు కార్పోరేటర్ శాంతి సాయిజ్ శేఖర్‌తో కలిసి పరిశీలించారు. పెద్దనాలాపై ఏర్పాటు చేయనున్న 4 కొత్త బిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు అయి ఆరునెలలు గడుస్తున్నా ఇప్పటికి పనులు ఎందుకు ప్రారంభించలేదని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి పనులను వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూపా, అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు, వర్క్ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, నాయకులు ముత్యంరెడ్డి, అంజి రామకృష్ణ, సత్యనారాయణ, కట్ట బుచ్చన్నగౌడ్, దాసపరి కర్ణ, రామకృష్ణ, నర్సింగ్‌రావు, భాను అశోక్, రవి, తిఊరుపతి రాజు, విష్ణు, తిరుపతి పాల్గొన్నారు.

## గ్రేటర్ యాదవ సంఘం ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్‌యాదవ్

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** గ్రేటర్ యాదవ మహాసభ ఉపాధ్యక్షునిగా రామంతాపూర్‌కు చెందిన ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ అధ్యక్షులు మైకల్‌కోల్ మహేందర్‌యాదవ్, జాతీయకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ నుంచి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో యాదవుల సమస్యల సాధన కోసం తమవంతు పోరాటం చేస్తామన్నారు. యాదవులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలు సాధించుకోవాలని సూచించారు.

## కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి: సిఐటియు



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.మీన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంతోష్‌నగర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని అన్నారు. లౌకిక ప్రజాతంత్ర భారతం ఏర్పడాలన్నారు. మన దేశంలో 90 శాతనికి పైగా శ్రామిక శక్తి అసంఘటిత రంగంలోనే ఉందని, అయితే ఆ శ్రామికుల సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, కోటిరెడ్డి, కిషన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తాం : శ్రీదేవి



వృద్ధురాలికి పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి శ్రీదేవి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్నవారికి న్యాయ సేవా సదనం ద్వారా ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.శ్రీదేవి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం రెడ్‌క్రాస్ సొసైటీ హాస్పిటల్‌లో శుక్రవారం హెచ్ఐవి, ఎయిడ్స్‌కు సంబంధించి అవగాహన సదస్సు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చేయూత ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయమూర్తి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎటువంటి సహాయమైనా తాము చేస్తామని, ముఖ్యంగా న్యాయ సహాయం, ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు త్వరగా అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కేసులను వాదించడానికి న్యాయవాదిని, ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి న్యాయమూర్తి పండ్లను పంపిణీ చేశారు

## ఎండోమెంట్‌కాలనీలో సిసిరోడ్డు పనులు : బండారు శ్రీవాణి



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ ఎండోమెంట్‌కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పలు కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం

**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యాలయం ముందు 8 రోజులుగా దీక్షలు చేస్తున్నామని అధికారుల నుండి ఇండ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం వచ్చేంతవరకు కొనసాగుతాయని. రైతు సంఘం జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 283లో అర్హులైన పేదలందరూ గుడిసెలు వేసుకుని 37 రోజులు నివాసం ఉన్న తర్వాత గుడిసెలు తీసివేసారని ఆ భూమిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని దీనికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ తెలిపారు. దీక్ష చేపట్టి 8 రోజులు అవుతున్న, అధికారుల నుండిగాని, ప్రజాప్రతినిధిలనుండి, ఎటువంటి సానుకూలత రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులనుండిగాని అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇస్తామని వాగ్దానం వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తామని, స్పందించనిఎడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో గుండె శివ, మందుగుల కవిత, మంగళపల్లి లలిత, పారిజాత, సునంద, హైమావతి, బాలమ్మ సుజాత, నాశమ్మ, మంగమ్మ, రహిమత్‌భీ కూర్చున్నారు.

## ఉద్యోగ నియామకాలు చేపట్టాలంటూ బిజెవైఎం ధర్నా



బిజెవైఎం ధర్నాలో పాల్గొన్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం ఆధ్వర్యంలో సైదాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శాఖల వారీగా ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు శివచంద్రగిరి, నాయకులు దినేష్, నవీన్, రామన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుజి జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్‌కుమార్

**సరూర్‌నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** ఐఎన్‌టియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ 31వ డివిజన్ శాంతినగర్‌కు చెందిన భరత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బడంగ్‌పేట్‌లో ఆయన జిల్లా ఐఎన్‌టియుసి కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గట్టు బాలకృష్ణ, సుదర్శన్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి పేర్కొన్నారు.కళ్యాణలక్ష్మీ, షాధి ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పలువురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఆర్థికంగా ఆసరగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలు పొందాలని కోరారు. బడుగు, బలహీనవర్గాల పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం,బొగ్గారపు దయనంద్‌గుప్తా, ఆర్‌డిఓ సురేష్ కుమార్, ఉప్పల్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్, సరూర్‌నగర్ తహసీల్దార్ జయశ్రీ, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని : కార్పొరేటర్ అరుణ



జూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హానిజరుగుతుందని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు.పూసలబస్తీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రేరణ బాలల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ పర్యావరణంతో పాటు మానవాళికి కూడా హాని చేస్తుందన్నారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులు జూట్ లేదా పేపర్ బ్యాగులు ఉపయోగించాలని, విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన పోటీలలో ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రద్యుమ్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులు : బన్నాల గీత



హిందూ స్మశానవాటికలో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత, డిసి అరుణకుమారి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లో హిందూ స్మశానవాటికను మాడల్ స్మశానవాటికగా తీర్చిదిద్దుతామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, జలమండలి డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, శానిటేషన్ డిఇ చందన తదితరులతో కలిసి పనులు పరిశీలించారు. ఇటీవల చిలుకానగర్ పర్యటనకు వచ్చిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి స్మశానవాటిక పరిశీలించి ఇందులో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారని, అందులో భాగంగా బాత్‌రూమ్‌ల ఏర్పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా డ్రైనేజీవ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, స్మశానవాటిక శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజ్ కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, పండ్ల కిషన్, శ్రీనివాస్, రామానుజం, బింగి శ్రీనివాస్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి : విజయగౌడ్



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విజయగౌడ్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని టిఆర్ఎస్ కొత్తపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయగౌడ్ పేర్కొన్నారు. గౌడ ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ హైదరాబాద్ నడిబొడ్డులోని ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపట్ల శుక్రవారం కొత్తపేటలో విజయగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌడ జాతి గుండె చప్పుడు తెలుసుకొని విగ్రహ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విగ్రహ ఏర్పాటుకు సాయశక్తుల కృషిచేసి సాధించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, విజయలక్ష్మి, గీత, శైలజ పాల్గొన్నారు